TGTEL/26/A4015

తెలంగాణ మంజీరా

సామాన్యుని చేతిలో అక్షర అస్త్రం తెలంగాణ మంజీరా

హైదరాబాద్ 02 ఎడిటర్ : సత్యనారాయణ 08, మంగళవారం, సెప్టెంబర్ 2026 పేజీలు 4 సంపుటి:01 సంచిక : 124 తెలుగువారి పత్రిక..... మీ కోసం

98496 38320

ఎన్నికల ముందు అభయహస్తం..

ఎన్నికల తర్వాత భస్మాసుర అస్త్రం..

కాంగ్రెస్‌పై కేటీఆర్ ఫైర్

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి.. వెయ్యి రోజులైనా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి నిరసన తెలిపారు. హామీల అమలులో కాంగ్రెస్ వైఫల్యం వెయ్యి రోజుల పాలన నిష్ఫలం అంటూ నినాదాలు చేశారు.స్థానిక సేవలను పొందండి

తెలంగాణ మంజీరాన్యూస్,సెప్టెంబరు07

ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద కేటీఆర్ మాట్లాడుతూ.. అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. సబ్బండ వర్గాలను మోసం చేసిందన్నారు. ఎన్నికల సమయంలో వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని 420 హామీలు ఇచ్చారని, బాండ్ పేపర్లపై రాసి ఇచ్చారని గుర్తు చేశారు. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులైనా ఇప్పటివరకు ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని మండి పడ్డారు. అందుకే అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలని కేసీఆర్ దిశానిర్దేశం చేశారని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని రకాలుగా తమ పార్టీని అవమానించినా.. ప్రజల కోసం హామీల అమలును ప్రశ్నించాలని కేసీఆర్ సూచించారని చెప్పారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ కుట్రలు కొత్తేమీ కాదని.. గతంలో ఎన్నో చూశామని అన్నారు. "రాష్ట్రంలోని ప్రజలందరి తరఫున కాంగ్రెస్‌కు ఈ సమావేశాల్లో పలు ప్రశ్నలు అడుగుతాం. ఎందుకు హామీల అమలు కాలేదు? ఏమైంది? అని వారందరి తరఫున అడుగుతాం" అని కేటీఆర్ అన్నారు. 97 జీవోను రియల్ ఎస్టేట్ కోసం తీసుకొచ్చారని కేటీఆర్ ఆరోపించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటోందని విమర్శించారు. రూ.18 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎందుకు పేరుకు పోయాయని ప్రశ్నిస్తామన్నారు. ఎన్నికల ముందు "అభయహస్తం"గా ఉన్న కాంగ్రెస్.. ఎన్నికల తర్వాత "భస్మాసుర హస్తం"గా మారిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్ర రైతుల తరఫున రైతాంగ సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని చెప్పారు. సింగరేణి కార్మికులు, ఆటో డ్రైవర్ల తరఫున కూడా ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. అసెంబ్లీ సమావేశాలను నెల రోజుల పాటు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల సమస్యలపై కూలంకషంగా చర్చ జరగాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్‌వాడీలు, సర్వేయర్ల సమస్యలపైనా చర్చించాలని అన్నారు. 22ఏ ద్వారా ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టిన ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిషేధిస్తారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి, మంత్రుల బంధువులకు అక్రమంగా భూ కేటాయింపులు చేస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్‌ను ఎన్ని అవమానాలు చేసినా రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అసెంబ్లీ వేదికగా ప్రజల ముందు ఎండగడతామని స్పష్టం చేశారు.



నల్ల టీ షర్టులతో బీఆర్ఎస్ నాయకులు నిరసన

హైదరాబాద్, తెలంగాణ మంజీరాన్యూస్, సెప్టెంబర్ 7;

తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను పోలీసులు అడ్డగించడంతో ఉద్రిక్తత చోటుచేసుకొంది. నల్లని టీషర్టులతో నినాదాలు చేసుకొంటూ వచ్చిన బీఆర్ఎస్ నాయకులను అలా రావద్దని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల అభ్యంతరంతో టీషర్టులు విప్పి బనియన్లతో హరీష్ రావు , ఎమ్మెల్యేలు లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. అసెంబ్లీ ప్రవేశద్వారం వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కన్నీళ్లు పెట్టుకున్నారు. పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని ఆవేదన వ్యక్తంచేశారు. హరీష్ రావు తో పాటు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని కూడా పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ తరలించారు.

'నా చీర లాగేశారు'..

అసెంబ్లీ గేటు వద్ద సునీతా లక్ష్మారెడ్డి కన్నీరు

- ఘటనపై ఫిర్యాదు చేస్తానన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన కాలికి గాయమైందని వెల్లడి
- నల్ల దుస్తులతో అసెంబ్లీకి బీఆర్ఎస్ నేతలు
- నేతలను గేటు వద్ద అడ్డుకున్న సిబ్బంది
- కేటీఆర్, జగదీశ్‌రెడ్డికి గాయాలైనట్లు ఆరోపణ

తెలంగాణ మంజీరాన్యూస్,సెప్టెంబరు07

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల తొలిరోజే తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. నల్ల దుస్తులతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ నేతలను గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో తన చీర లాగేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి కన్నీరు పెట్టుకున్నారు. తన కాలికి కూడా గాయమైందని చెప్పారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేస్తానని తెలిపారు.బీఆర్ఎస్ నేతలు నల్ల షర్టులు, మహిళా నేతలు నల్ల చీరలు ధరించి అసెంబ్లీకి వచ్చారు. అయితే వారికి ప్రవేశం లేదంటూ సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే నిరసనకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.తన చీర లాగడం బాధ కలిగించిందని సునీతా లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఉన్న మహిళలకే రక్షణ లేకపోతే బయట ఉన్న మహిళలకు వీళ్లు ఏం రక్షణ కల్పిస్తారని ప్రశ్నించారు. తన కాలికి గాయమైందని తెలిపారు.తాము అసెంబ్లీకి వస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్న భయంతోనే అడ్డుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు తమకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.మరోవైపు అసెంబ్లీ గేటు వద్ద జరిగిన తోపులాటలో కేటీఆర్, జగదీశ్‌రెడ్డికి గాయాలైనట్లు బీఆర్ఎస్ నేతలు తెలిపారు. దీంతో అసెంబ్లీ ప్రాంగణంలో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం

స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు

వీడియో ఫుటేజ్‌లను పరిశీలించిన రేవంత్ రెడ్డి

తాతా మధును బర్తరఫ్ చేయాలన్న కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు

తెలంగాణ మంజీరాన్యూస్,సెప్టెంబరు07

అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చేపట్టిన ఆందోళన తీవ్ర ఉద్రిక్తతకు దారితీయడం, ఇదే సమయంలో స్పీకర్‌ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యల దరిమిలా తెలంగాణ రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మంత్రులు, కీలక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అత్యవసరంగా భేటీ అయ్యారు. ఆందోళనల సమయంలో స్పీకర్‌ను, పోలీసు యంత్రాంగాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ నేతలు మాట్లాడిన వీడియో ఫుటేజ్‌లను సీఎం స్వయంగా పరిశీలించి, అధికారులను ఆరా తీశారు. శాసనసభ స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత పట్ల అహంకారపూరితంగా వ్యవహరిస్తూ, అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుతో పాటు ఇందుకు బాధ్యులైన బీఆర్ఎస్ సభ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు ఈ సందర్భంగా రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. సీఎంతో భేటీ అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన దళిత ఎమ్మెల్యేలు... బీఆర్ఎస్‌కు దళితులంటే ఆదినుంచీ చిన్నచూపేనని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దళిత స్పీకర్‌ను అవమానించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని... సభ నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తాతా మధు చేసిన వ్యాఖ్యల వీడియోను సీఎం కార్యాలయం విడుదల చేసింది.

సెక్షన్ 22ఏ నిషేధిత జాబితాపై బీజేపీ వాయిదా తీర్మానం

తెలంగాణ మంజీరాన్యూస్,సెప్టెంబరు07

తెలంగాణ ప్రజల భూములు, ఇండ్లను సెక్షన్ 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడంపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని బీజేపీ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఈ మేరకు ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, పాల్వాయి హరీశ్ బాబు, ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి వాయిదా తీర్మానం అందజేశారు.ప్రజల భూములు, ఇండ్లను నిషేధిత జాబితాలో చేర్చడంతో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అసెంబ్లీలో చర్చించాలని బీజేపీ ఎమ్మెల్యేలు కోరారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.మరోవైపు అసెంబ్లీలో అధికార కాంగ్రెస్‌ను ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ అస్త్రశస్త్రాలతో సిద్ధమవుతుండగా.. ప్రతిపక్షం దాడిని డైవర్షన్ రాజకీయంతో ఎదురొనేందుకు అధికారపక్షం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నది. కాంగ్రెస్ 'వెయ్యి రోజుల వైఫల్యాల'పై బీఆర్ఎస్ తరఫున కేటీఆర్ బుల్లెట్లు ఎక్కుపెట్టనుండగా 22ఏ నిషేధిత భూముల వివాదం, సాగునీటి ప్రాజెక్టులు, పాలిటెక్నిక్, విద్యార్థుల సమస్యల అస్త్రాలను సంధించేందుకు బీఆర్ఎస్ శాసనసభా పక్ష ఉపనేత హరీశ్‌రావు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సంక్షేమ పథకాల బకాయిలు.. ఇలా ఒకో అంశాన్ని తీసుకొని ప్రభుత్వాన్ని సభలో నిలదీసేందుకు గులాబీ పార్టీ స్క్రిప్ట్ రెడీ చేసుకుంటున్నట్టు సమాచారం.

అసెంబ్లీలో రచ్చ..

బీజేపీకి అన్నింట్లో రాజకీయాలే కావాలంటూ కోమటిరెడ్డి ధ్వజం

22-ఏపై చర్చకు బీజేపీ సభ్యుల పట్టు

భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నినాదాలు

బీఆర్ఎస్ తో బీజేపీ కుమ్మక్కయిందన్న కోమటిరెడ్డి

తెలంగాణ మంజీరాన్యూస్,సెప్టెంబరు07

తెలంగాణ శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన వెంటనే సభలో బీజేపీ సభ్యుల గందరగోళంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలను ప్రారంభించగానే, బీజేపీ ఎమ్మెల్యేలు 22-ఏ నిషిద్ధ భూముల అంశంపై తక్షణమే చర్చ చేపట్టాలని పట్టుబడుతూ ప్లకార్డులతో సభాప్రాంగణంలోకి దూసుకెళ్లారు. స్పీకర్ కల్పించుకుని... బీఏసీ సమావేశంలో చర్చించి 22-ఏపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అయినప్పటికీ బీజేపీ సభ్యులు తగ్గలేదు. భూ దందాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలంటూ బీజేపీ సభ్యులు నినాదాలతో హోరెత్తించారు.మరోవైపు, బీజేపీ సభ్యుల తీరుపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సభలో ఏ అంశంపైనైనా సుదీర్ఘంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటే, బీజేపీ నాయకులకు మాత్రం అన్నింట్లో రాజకీయాలే కావాలి" అని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో రూ. లక్ష కోట్ల మేర భారీ అవినీతి జరిగిందని, దానిపై సీబీఐ విచారణ జరిపించాలని ఏడాది క్రితం లేఖ రాసినా కేంద్రం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బీఆర్ఎస్‌తో లోపాయికారీగా కుమ్మక్కై విచారణ జరగకుండా బీజేపీ అడ్డుపడుతోందని సంచలన ఆరోపణలు చేశారు. కాళేశ్వరం అవినీతి బయటకు రాకుండా స్వయంగా ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలే అడ్డుపడుతున్నారని కోమటిరెడ్డి మండిపడ్డారు.మరో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... సభకు బీజేపీ సభ్యులు సహకరించాలని విన్నవించారు.

స్పీకర్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అనుచిత వ్యాఖ్యలు..

తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్

స్పీకర్ ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు

కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ను కోరిని కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు

ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్న సీతక్క

తెలంగాణ మంజీరా న్యూస్,సెప్టెంబరు07

శాసనసభ స్పీకర్ స్థానంలో ఉన్న దళిత నేతను బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా అవమానించారంటూ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగబద్ధమైన స్థానానికి కనీస గౌరవం ఇవ్వకుండా 'ఎవడ్రా', 'స్పీకర్ గాడు' అంటూ ఏకవచనంతో సంబోధించడమే కాకుండా, 'అధికారం ఇచ్చిన వాడు ఎవడ్రా' అంటూ తీవ్ర అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం బీఆర్ఎస్ నేతల అహంకారానికి, దళిత వ్యతిరేక మనస్తత్వానికి అద్దం పడుతోందని మండిపడ్డారు. ఈ వ్యవహారాన్ని కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు అత్యంత తీవ్రంగా పరిగణించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌ను అసభ్యకర పదజాలంతో దూషించిన తాతా మధును తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుంచి తప్పించాలని, ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీఎంను కోరారు. మరోవైపు ఈ ఘటనపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కూడా తీవ్రంగా స్పందించారు. స్పీకర్‌ను అవమానించిన సదరు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దు చేయడంతో పాటు, బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

దళిత స్పీకర్ పై అసభ్య పదజాలం...

ఖండించిన ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య చౌదరి

తెలంగాణ మంజీరా //ఖమ్మం బ్యూరో

బీఆర్ఎస్ నేతల దురహంకారానికి పరాకాష్ట! దొబ్బలసౌజన్య మాట్లాడుతూబిఎమ్మెల్సీ తాతా మధు.. ఒక దళిత స్పీకర్‌ను ఉద్దేశించి తీవ్రమైన పదజాలం ఉపయోగించడం అత్యంత అభ్యంతరకరం. ఇది కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు. దళిత స్పీకర్ మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన తీరుగా తెలంగాణ సమాజం చూస్తోంది. సభలో మాట్లాడటానికి దమ్ము లేక...ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేక... తమ నాయకుడు అసెంబ్లీకి రాకపోవడంపై సమాధానం చెప్పలేక...విషయాన్ని పక్కదారి పట్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అడ్డమైన పిచ్చివేషాలు తెలంగాణ ప్రజలకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాజకీయ భేదాలు ఉండొచ్చు. విమర్శలు చేసుకోవచ్చు. కానీ స్పీకర్ పదవికి, వ్యక్తిగత గౌరవానికి, దళితుల ఆత్మగౌరవానికి భంగం కలిగించే స్థాయిలో అసభ్య పదజాలం ఉపయోగించడం ఏమాత్రం సమర్థనీయం కాదు. ఈ దురహంకారాన్ని తెలంగాణ సమాజం ముక్తకంఠంతో ఖండించాలి. "స్పీకర్‌ను అవమానించడం అంటే శాసనసభ గౌరవాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమే"

కేసీఆర్ క్షమాపణ చెప్పాలి

స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కేసీఆర్ క్షమాపణ చెప్పాలని అసెంబ్లీలో సీఎం రేవంత్ డిమాండ్

- ▶▶ తాతా మధు వ్యాఖ్యలపై సీఎం ఆగ్రహం
- ▶▶ ఎమ్మెల్సీని డిస్మిస్ చేయాలని మండలి చైర్మన్ ను కోరిన వైనం
- ▶▶ స్పీకర్‌ను గౌరవించడం సభా సంప్రదాయమని వ్యాఖ్య
- ▶▶ బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర ఆరోపణలు

తెలంగాణ మంజీరా సెప్టెంబర్ 7

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తాతా మధును తక్షణమే చట్టసభ నుంచి డిస్మిస్ చేయాలని శాసనమండలి ఛైర్మన్‌ను కోరారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభలో సోమవారం మాట్లాడిన రేవంత్ రెడ్డి.. సభాపతి స్థానానికి ఎంతో గౌరవం ఉందన్నారు. స్పీకర్‌ను గౌరవించడం చట్టసభల కనీస సంప్రదాయమని చెప్పారు. సభాపతిపై అభ్యంతరకరమైన భాషను ఉపయోగిస్తే చూస్తూ ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఇది స్పీకర్‌కు జరిగిన అవమానం మాత్రమే కాదని, సభలోని ప్రజాప్రతినిధులందరికీ జరిగిన అవమానమని అన్నారు. బీఆర్ఎస్ సభ్యులను కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌కు పిలిపించి ఉసిగొల్పి పంపడం వల్లే ఆ పార్టీ నేతలు ఈ విధంగా వ్యవహరిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. సభ్యుల హక్కులను కాపాడుతున్న స్పీకర్‌ను ఉద్దేశపూర్వకంగా అవ మానించారని విమర్శించారు. ప్రభుత్వం కొన్ని సందర్భాల్లో సంయమనం పాటి స్తుందని, దాన్ని తమ చేతగా నితనంగా భావించవద్దని హెచ్చరించారు. తన రాజకీయ జీవితంలో ఎన్నో సభలను చూశానని, చట్టసభల్లో ఇంత అభ్యంతరకరమైన భాషను ఎప్పుడూ చూడలేదని రేవంత్ అన్నారు. ఇలాంటి వైఖరిని క్షమిస్తూ పోతే ప్రజాస్వామ్య వ్యవస్థలపై ప్రజలకు ఉన్న గౌరవం దెబ్బతింటుందని హెచ్చరించారు. మరోవైపు బీజేపీపైనా సీఎం విమర్శలు చేశారు. బీఆర్ఎస్ నేతలను కాపాడేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బీఏసీ)లో నిర్ణయం తీసుకున్న తర్వాతే బీజేపీ లేవనెత్తిన అంశాలపై చర్చిస్తామని రేవంత్ స్పష్టం చేశారు.

నష్టాలతో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ,సెప్టెంబర్7(తెలంగాణ మంజీరా):

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, చమురు ధరల్లో అస్థిరత, వడ్డీ రేట్లు మరింత పెరగొచ్చన్న ఆందోళనలు ఇన్వెస్టర్లపై ప్రభావం చూపాయి. ముఖ్యంగా ఐటీ, మెటల్, ప్రభుత్వ రంగ బ్యాంకుల షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తడంతో సూచీలు దిగజారాయి. సెన్సెక్స్ 382.62 పాయింట్లు నష్టపోయి 76,132.81 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 118.55 పాయింట్లు కోల్పోయి 23,779.15 వద్ద ముగిసింది. రెండు సూచీలు సుమారు 0.5 శాతం చొప్పున నష్టపోయాయి. నిఫ్టీ సాంకేతికంగా కీలక స్థాయికి చేరిందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. 23,800 స్థాయి గతంలో కీలక మద్దతుగా నిలిచింది. ఇప్పుడు అదే స్థాయి తక్షణ నిరోధంగా మారే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. నిఫ్టీ ఈ స్థాయిని అధిగమించి నిలదొక్కుకోకపోతే అమ్మకాల ఒత్తిడి కొనసాగే అవకాశముందని చెబుతున్నారు. మరోవైపు 23,750-23,700 స్థాయిని తక్షణ మద్దతుగా నిపుణులు చూస్తున్నారు. ఈ స్థాయి కంటే దిగువన నిఫ్టీ ముగిస్తే మరింత అమ్మకాలు జరిగి 23,600 ప్రాంతం వరకు పడిపోయే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు. నిఫ్టీలో ఇన్ఫోసిస్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ ఇన్సూరెన్స్ షేర్లు ఎక్కువగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.46 శాతం తగ్గగా, స్మాల్‌క్యాప్ 0.02 శాతం స్వల్పంగా పెరిగింది. రంగాల వారీగా ఐటీ, మెటల్ షేర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు, రియల్టీ, మీడియా షేర్లు కూడా వెనుకబడ్డాయి. అయితే ఫార్మా, హెల్త్‌కేర్ షేర్లు మాత్రం మార్కెట్ ప్రతికూలతను తట్టుకొని మెరుగ్గా రాణించాయి. అంతర్జాతీయ పరిణామాలు, చమురు ధరల కదలికలపై ఇన్వెస్టర్లు నిశితంగా దృష్టి పెట్టారు.

నల్ల దుస్తులతో అసెంబ్లీకి రావడం నేరమా

మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల తీరు సిగ్గుచేటు

పటాన్‌చెరు, తెలంగాణ మంజీరా న్యూస్ :

అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై నిరసన ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పిలుపు మేరకు నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధు తో కలిసి బీఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ లు పాల్గొన్నారు. ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను అడ్డుకునే విధంగా ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును కాలరాసే ప్రయత్నాలను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని మాద్రి పృథ్వీరాజ్ అన్నారు. ప్రజల హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. ప్రజలు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పృథ్వీరాజ్ అన్నారు.

స్వాగతం బోర్డు కు శంఖుస్థాపన

మునిపల్లి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఎల్లలింగ మహారాజు సిద్ద రామేశ్వరం ఆశ్రమంలో స్వాగతం బోర్డు కు స్వామి వారు సోమవారం శంఖుస్థాపన చేశారు. అనంతరం స్వాగతం బోర్డు ఏర్పాటు చేసేందుకు దాత గొప్లారం విజయ్ అందిస్తున్నట్లు ఎల్లలింగ ఆశ్రమ సభ్యులు పేర్కొన్నారు. ఈ శంఖుస్థాపన కార్యక్రమంలో మాజి ఎంపిపి. రాజేశ్వర్, విజయ్ కుమార్, శివకుమార్, రఘునందన్, శివకుమార్, మురళి, గ్రామ సర్పంచ్ మల్లేశం, సుధాకర్, సిద్దు, ఎల్లలింగ ఆశ్రమ పూజారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా స్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా..?

బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై ప్రభుత్వ నిర్బంధ వైఖరికి నిరసన

సంగారెడ్డిలో బిఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలపై ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్బంధ వైఖరికి నిరసనగా సంగారెడ్డిలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదేశాల మేరకు సంగారెడ్డిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా రాస్తారోకో నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. "సీఎం డౌన్ డౌన్ ప్రజా అంటు నినాదాలు చేశారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు బిఆర్ఎస్ శ్రేణులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మధ్య తోపులాట చోటుచేసుకుంది. నాయకులను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనను అసెంబ్లీలో నిలదీస్తారనే భయంతోనే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలులో జరిగిన వైఫల్యాలను ప్రశ్నించకుండా ఉండేందుకే ప్రభుత్వం నిర్బంధ రాజకీయాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత దారుణమని ఆరోపిస్తూ, ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు. పార్లమెంట్‌లో నల్ల టీషర్టులు ధరించి నిరసన వ్యక్తం చేసినప్పుడు తప్పుగా కనిపించని చర్య, తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల టీషర్టులు ధరించి నిరసన తెలియజేస్తే ఎందుకు తప్పవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రతిపక్ష సభ్యులను అడ్డుకోవడం, మహిళా ప్రజాప్రతినిధులతో అనుచితంగా వ్యవహరించడం, పోలీసు బలగాలను ఉపయోగించి నిరసనలను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, చింతా సాయినాథ్, మందుల వరలక్ష్మి, డాక్టర్ శ్రీహరి, మనోహర్ గౌడ్, నాగరాజు గౌడ్, చక్రపాణి, యువజన నాయకులు శ్రవణ్ రెడ్డి, వాజిత్, వేణుగోపాలస్వామి, యువకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళిత స్పీకర్‌పై అహంకార వ్యాఖ్యలు

రాజ్యాంగాన్ని అవమానించడమే

టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి కృష్ణ

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం అవుతున్న నేపథ్యం లో అసెంబ్లీ ఆవరణలో రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న దళిత నేత గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు తీవ్ర అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలమురళి కృష్ణ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సభాపతి స్థానంలో ఉన్న ఒక దళిత నాయకుడిని ఉద్దేశించి ఇష్టారీతిగా మాట్లాడటం బీఆర్ఎస్ పార్టీకున్న దళిత వ్యతిరేక భావజాలానికి, అహంకారానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. అత్యున్నత ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగ విలువలను బీఆర్ఎస్ నేతలు కించపరుస్తున్నారని విమర్శించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌తో పాటు దళిత సమాజానికి తాతా మధు, బీఆర్ఎస్ అధినాయకత్వం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.సభాపతి గౌరవాన్ని దిగజార్చేలా అసెంబ్లీ ప్రాంగణంలో వ్యవహరించిన ఎమ్మెల్సీ తాతా మధుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు.దళిత వర్గానికి చెందిన నాయకుడు అత్యున్నత స్థానంలో ఉండటం ఓర్వలేకే బీఆర్ఎస్ నేతలు ఇలాంటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు.తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, దళిత బహుజన సంఘాల భాగస్వామ్యంతో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని బాలమురళి కృష్ణ హెచ్చరించారు.

భూలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

నారాయణఖేడ్, తెలంగాణ మంజీరా న్యూస్ :

మండలం తుర్కపల్లి భూలక్ష్మి అమ్మవారి ఆలయంలో తుర్కపల్లి, పోతన్‌పల్లి, పల్లుతండా, సిర్గాపూర్ మండలం కద్పల్ గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని కోరుకుంటూ భూలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాలుగు గ్రామాల సర్పంచులు ప్రతాప్ రెడ్డి, శ్రీధర్ రెడ్డితో పాటు ఆయా గ్రామాల ప్రజలు పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తమ గ్రామాల ప్రజల 40 ఏళ్ల చిరకాల వాంఛ అయిన తుర్కపల్లి--కద్పల్ నూతన రహదారి నిర్మాణాన్ని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రత్యేక చొరవతో సాకారం చేశారని వారు పేర్కొన్నారు. ప్రజల చిరకాల సమస్యను పరిష్కరించి నాలుగు గ్రామాలను నారాయణఖేడ్‌తో మరింత చేరువ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సేవలకు గుర్తుగా భూలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని, ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తిని అమ్మవారు ప్రసాదించాలి" అని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు.

సెప్టెంబర్ 18 19 20 తేదీలలో

రాష్ట్ర ప్లీనరీని జయప్రదం చేయండి.

శాస్త్రీయ విద్యా విధానానికి పోరాడుదాం

తెలంగాణ మంజీరా న్యూస్..

ఈ రోజు సంగారెడ్డి జిల్లా కార్యాలయంలో సెప్టెంబర్ 18, 19, 20 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేసిన రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రవి మాట్లాడుతూ, రాష్ట్రంలోని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర ప్లీనరీలో విస్తృతంగా చర్చించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన విద్యార్థి ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులకు అందాల్సిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలపై సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఐక్యంగా ఉద్యమాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం చైతన్యవంతులై సంఘటితంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాల సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం గారు జాతీయ రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారు. హలో విద్యార్థి చలో సంగారెడ్డి అనే నినాదంతో ఈ సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. 19న ఉన్నత విద్య మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి గారు హాజరవుతారు. ఈ సమావేశాలకు రాష్ట్రం నలుమూలల నుండి విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారు. రంగంలో ప్రభుత్వంలో అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమలకు నాంది కాబోతున్న సంగారెడ్డి జిల్లా రాష్ట్రంలో ప్రత్యేకంగా నిలవబోతుందని అన్నారు.సెప్టెంబర్ 18, 19, 20 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరిగే ఖూఫీ× రాష్ట్ర ప్లీనరీకి విద్యార్థులు, యువత, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు."విద్యార్థుల సమస్యలపై పోరాడుదాం -- విద్యార్థి హక్కులను కాపాడుదాం రాష్ట్ర ప్లీనరీని జయప్రదం చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్, రుక్మిణి, జస్విక, ప్రియాంక, సాహితి, ధరణి, చందన తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

పెండింగ్‌లో ఉన్న నోటీసులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేయాల్సిన పెండింగ్ నోటీసులను రెండు రోజుల్లోగా పూర్తిగా అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేసి, పారదర్శకమైన, సమగ్ర ఓటరు జాబితాను రూపొందించేందుకు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణ (గ×=) ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీ, అందజేత, హియరింగ్‌ల నిర్వహణ తదితర అంశాలపై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఏఈఆర్ఓలు ప్రతిరోజూ తమ పరిధిలోని సూపర్‌వైజర్లు, బీఎల్ఓలతో పెండింగ్‌లో ఉన్న పనులను సమీక్షిస్తూ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన పత్రాలను సమర్పించేలా బీఎల్ఓల ద్వారా వారికి తగిన అవగాహన, సహకారం అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల జారీని నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయడంతో పాటు, హియరింగ్‌లను కూడా సకాలంలో నిర్వహించి పూర్తి చేయాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం జరగకుండా ఈఆర్ఓలు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలోని ప్రక్రియను పూర్తిస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంగీత, ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గంగ కత్వ కాలువ ఆధునీకరణకు రూ.37.81 కోట్లు

3000 ఎకరాల ఆయకట్టుకు అందనున్న సాగు నీరు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

జివో విడుదల చేసిన నీటిపారుదల శాఖ

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

సదాశివపేట మండలం సూరారం గ్రామం నుండి మొదలయ్యే నిజాం కాలం నాటి గంగ కత్వ కాలువ ఆధునీకరణ కు జగ్గారెడ్డి చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది. నిజాం కాలం లో నిర్మించిన ఈ కాలువ ఇప్పటివరకు మరమ్మత్తు కు నోచుకోలేదు. దశాబ్దాల పాటు మరమ్మత్తుల కోసం అధికారులు ప్రతిపాదనలు పంపుతున్న పనులకు మోక్షం కలుగలేదు. గంగ కత్వ ఆయకట్టు రైతులు , స్థానిక నేతల కోరిక మేరకు జగ్గారెడ్డి మూడు నెలల క్రితం నీటి పారుదల శాఖ అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆధునీకరణ పనుల కోసం వెంటనే కొత్త ప్రతి పాదనలు రూపొందించాలని అధికారులకు సూచించారు. కాలువ ఆధ ునీకరణ పనుల కోసం నీటి పారుదల శాఖ అధికారులు ప్రతి పాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ ప్రతి పాదనలకు ఆమోదిస్తూ రూ 37.81 కోట్లు మంజూరు కు పరిపాలన అనుమతులు జారీ చేస్తూ నీటిపారుదలశాఖ జీవో విడుదల చేసింది. గంగ కత్వ కాలువకు నిధులు మంజూరు పై జగ్గారెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల ఆనందం వ్యక్తం చేశారు. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క లకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆధునీకరణ పనులు ఇలా...గంగ కత్వ కాలువ సదాశివపేట మండలం సూరారం గ్రామం లో ప్రారంభం అయ్యి 11 గ్రామాలను కలుపుతూ సదాశివపేట మండలం లోని మాచిరెడ్డి పల్లి గ్రామం వరకు సుమారు

15 కిలో మీటర్ల పొడవునా విస్తరించి ఉంది. గంగకత్వా కాలువ కు 33 చెరువుల నుండి ఫీడర్ చానల్స్ ఉన్నాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా కాలువకు లైనింగ్ పనులు చేపడతారు. కాలువ పైన అవసరం ఉన్న చోట కొత్త బ్రిడ్జి ల నిర్మాణం, పాత వాటికి మరమ్మత్తు పనులు చేస్తారు. దీనితో పాటు కాలువ పొడవునా తుములకు రిపేర్లు చేస్తారు. ఈ కాలువ పనులు పూర్తయితే 3000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించవచ్చని తెలిపారు.

ఇంధన రంగంలో ఆవిష్కరణలకు ఊతం

ఐఐటీ హైదరాబాద్‌లో గెయిల్, పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ ఆధ్వర్యంలో

ఎంసీ2 ప్లస్ హైదరాబాద్ కనెక్ట్’

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

భారత ఇంధన రంగంలో స్టార్టప్‌లు, ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో గెయిల్ (ఇండియా) లిమిటెడ్, పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ లిమిటెడ్ మరియు ఎంసీ2 ఫౌండేషన్ సంయుక్తంగా ఐటీఐసీ ఇంక్యుబేటర్, ఐఐటీ హైదరాబాద్ సహకారంతో ‘ఎంసీ2 ప్లస్ ఇగ్నైట్ హైదరాబాద్ కనెక్ట్’ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్‌లో నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి బ్యాంక్ ఆఫ్ బరోడా మాజీ సీఎండీ డాక్టర్ అనిల్ కె. ఖండేల్వాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గెయిల్ సీఎండీ, దీపక్ గుప్తా, పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ ఎండీ ు సీఈఓ, అక్షయ్ కుమార్ సింగ్, ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫె. బి.ఎస్. మూర్తి, గెయిల్ డైరెక్టర్ (హెచ్ఆర్) ఆయుష్ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెయిల్ సీఎండీ శ్రీ దీపక్ గుప్తా మాట్లాడుతూ భారతదేశం ఇంధన అవసరాలు వేగంగా పెరుగుతున్న తరుణంలో క్లీన్ ఎనర్జీ వైపు మళ్లాల్సిన అవసరం ఉందని, దీని కోసం సాంప్రదాయ మౌలిక సదుపాయాలను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్విన్స్, రోబోటిక్స్, డ్రోన్స్ వంటి సాంకేతికతలతో ‘తెలివైన ఆస్తులు’గా మార్చాలని పిలుపునిచ్చారు. పెట్రోనెట్ ఎల్ఎన్‌జీ సీఈఓ శ్రీ అక్షయ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ ఎల్ఎన్‌జీ రీగ్యాసిఫికేషన్ ప్రక్రియలో వృధా అయ్యే కోల్డ్ ఎనర్జీని డేటా సెంటర్లు, కోల్డ్ స్టోరేజీలలో వినియోగించుకునే అవకాశాలు, అలాగే సీబీజీ దిగుబడిని పెంచడం ద్వారా దిగుమతుల పై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన దేశంలోనే అతిపెద్ద ఇంధన ఆవిష్కరణ యాక్సిలరేటర్

అయిన ఎంసీ2 ప్లస్ కార్యక్రమం కింద ఎంపికైన 30 అత్యుత్తమ స్టార్టప్‌లకు రూ.50 లక్షల వరకు కన్వర్టిబుల్ ఫండింగ్, రూ.1.5 కోట్ల వరకు మైల్‌స్టోన్ ఆధారిత నిధులు, మెంటార్‌షిప్, పైలట్ అవకాశాలు కల్పించనున్నట్లు ఎంసీ2 ఫౌండేషన్ సీఈఓ శ్రీ సందీప్ మహేశ్వరి తెలిపారు. డిజిటల్ అసెట్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి సారించిన ఈ హైదరాబాద్ ఎడిషన్‌కు విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, స్టార్టప్ ప్రతినిధుల నుండి విశేష స్పందన లభించింది.

సంగారెడ్డి ఆర్టీసీ డిపో అధికారులకు

వినతిపత్రం అందజేత

తోపాజి అనంత కిషన్

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఆర్టీసీ డిపో అభివృద్ధి, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టిజేఎంయూ యూనియన్ గౌరవ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్ ఆధ్వర్యంలో డిపో మేనేజర్, డిప్యూటీ రీజనల్ మేనేజర్ లను కలిసి వినతిపత్రం అందచేసిన తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రెసిడెంట్ మహేందర్, కార్యదర్శి విక్రమ్, రీజనల్ మహిళా కార్యదర్శి స్వరూప, డిపో మహిళా అధ్యక్షులు సక్కుబాయి, సభ్యులు సరిత, అమరమ్మ, సాయన్న, రాములు ప్రభాకర్, అనీల్, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్ మాట్లాడుతూ సంగారెడ్డి డిపోను కార్మికుల పేరుతో బద్నామ్ చేసే విధంగా అధికారులు ప్రవర్తిస్తే ఊరుకోమని అన్నారు. సంగారెడ్డి డిపో లాభాల బాట పడే విధంగా జగ్గారెడ్డి సహకారంతో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో మాట్లాడి డిపో అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. వెంటనే కార్మికుల, మహిళా కార్మికుల సమస్యలు అన్ని పరిష్కరించి, పాత రూట్లలోనే అన్ని బస్సు సర్వీసులు పునరుద్దరించాలని పేర్కొన్నారు.

అక్రమ అరెస్ట్ కు నిరసనగా

బిఆర్ఎస్ ధర్నా..!

జహీరాబాద్, తెలంగాణ మంజీరా న్యూస్ :

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలకు నల్ల టీ- షర్టులతో హాజరైన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ వై. నరోత్తమ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల దగాపాలనపై అసెంబ్లీ వేదికగా ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజా సమస్యలపై చర్చించేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మహిళా ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరు సరైంది కాదని, రాజ్యాంగబద్ధంగా ఉన్న ప్రజాప్రతినిధుల పట్ల ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప, బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు తట్టు నారాయణ, వెంకటేశం, సంజీవ్ రెడ్డి, నర్సింలు, మాజి మున్సిపల్ చైర్మన్ తంజిం, సీనియర్ నాయకులు నామా రవికిరణ్,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మహిళా పట్టణ అధ్యక్షురాలు మంజుల ,అనుషమ్మ , పద్మజ, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, నరసింహా రెడ్డి, సంగమేశ్వర,నరసింహా గౌడ్,జె రవికిరణ్ ,పట్టణ కౌన్సిలర్ లు,వివిధ గ్రామాల సర్పంచ్ లు, మాజి సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీ లు,నాయకులు కార్యకర్తలు
తదితరులు పాల్గొన్నారు.

అల్మాయిపేట్ గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు

ఆందోల్, తెలంగాణ మంజీరా న్యూస్ :

ఆందోల్ మండల పరిధిలోని అల్మాయిపేట్ గ్రామ సర్పంచ్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ హెల్త్ క్యాంప్ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క హెల్త్ క్యాంపుకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉచిత వైద్య పరీక్షలు రక్తపోటు పరీక్షలు షుగరు గ్లూకోజ్ పరీక్ష ఉచిత ఇన్వెస్టిగేషన్స్ పరీక్షలు జనరల్ మెడిసిన్ జనరల్ సర్జరీ గైనకాలజీ ఆప్తల్మాలజీ కళ్ల విభాగం ఆర్థోపెడిక్స్ ఎముకల విభాగం అవసరమైన శస్త్ర చికిత్స లు సర్జరీలు ఉచితంగా నిర్వహించబడును రోగులకు మందులు ఉచితంగానే అందజేశారు ఈ క్యాంపుకు ఎంఎన్ఆర్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

760 ఎకరాల అసైన్డ్ భూముల వివాదం

70 ఏళ్లుగా సాగు చేస్తున్న దళిత రైతులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతి

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

రామచంద్రాపురం మండలం ఈదుల నాగులపల్లి గ్రామంలో సర్వే నంబర్లు 134, 135 లోని 760 ఎకరాల భూముల వివాదం మళ్లీ తెరపైకి వచ్చింది. 1945 నుండి సాగు చేసుకుంటున్న తమ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కబ్జాదారుల నుండి కాపాడాలని దాదాపు 119 మంది మాల, మాదిగ బడుగు రైతులు జిల్లా కలెక్టర్ గారికి ముకవి పత్రం (పీవీ చీశీ.86) ద్వారా వినతి పత్రం అందజేశారు.ప్రధాన అంశాలు:రైతుల కథనం ప్రకారం, తాము 1950 కంటే ముందు నుండి ఈ 760 ఎకరాలను సాగు చేస్తూ ప్రభుత్వానికి శిస్తులు, కౌలు చెల్లిస్తున్నామని, 1954-1973, 1979-80 ర్ ఓ ర్, రికార్డులలో తమ పేర్లు ఉన్నాయని తెలిపారు. 1992లో అప్పటి కలెక్టర్ 6వ నోటీసు జారీ చేసి 119 మందికి 38-ఈ పట్టా మంజూరు చేశారని, అయితే అందులో 50 మందికి ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదని, పట్టా ఇచ్చిన వారికి కూడా ఓ ర్ సి, లు (ఒక్యూపాన్సీ రైట్స్ సర్టిఫికెట్) ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల 38-ఈ ను కాన్సలేషన్ చేసిన తర్వాత కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, రౌడీ మూకలు తమ భూములను బలవంతంగా గుంజుకుని కబ్జా చేశారని రైతులు ఆరోపిస్తున్నారు. కాబట్టి కలెక్టర్ జోక్యం చేసుకుని కాన్సల్, చేసిన 8 డిజిట్ ఆర్డర్లను తొలగించి, తమకు ఓ ర్ సి లు మంజూరు చేసి న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

చలో హైదరాబాద్ మహా దర్నా పోస్టర్ ఆవిష్కరణ

సంగారెడ్డి, తెలంగాణ మంజీరా న్యూస్ :

చలో హైదరాబాద్ మహా దర్నా పోస్టర్ ను మంగళవారం ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ లో హైదరాబాద్ మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని టిజిఇజేఎసి జిల్లా చైర్మన్ ఎండి.జావీద్ అలీ మరియు సెక్రటరీ డాక్టర్ వైద్యనాథ్ తెలిపారు. 10వ తేదీన హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలంగాణ రాష్ట్ర టిజిఇజేఎసి చైర్మన్ పిలుపు మేరకు జరగబోయే మహా ధర్నాను విజయవంతం చేసేందుకు ఈ పోస్టర్ ఆవిష్కరణ ఏర్పాటు చేశారు. జిల్లాలోని టిఎన్జీవోస్ గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అన్ని శాఖల ఉద్యోగులు, హాజరై విజయవంతం చేయాలని కోరారు.